# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.29 .04.2018.**

**<u>ఏ.టి.యమ్‌ల వద్దకు వచ్చు వారి దృష్టి మరల్చి నగదును దొంగిలించే నిందితుని అరెస్ట్</u>**

***అతని వద్ద నుండి సుమారు రూ.25 వేలు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.29.04.18న విజయవాడ, కృష్ణలంక, పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్ సమీపంలో అనుమానంగా సంచరిస్తున్న నిందితుడిని గుర్తించి అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు ఏ.టి.యమ్‌ల వద్ద ఏ.టి.యమ్ పరిజ్ఞానం లేని వ్యక్తులను టార్‌గెట్ చేసుకుని వారికి సహాయం చేస్తున్నట్లుగా నటించి వారి కార్డులను మార్చి వారి నుండి ముందుగా పిన్ నెంబర్‌ను తెలుసుకుని ఏటియమ్‌లలో నగదును దొంగిలిస్తునట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్దనుండి రూ.25 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితుల వివరాలు:</u>**

**1) గుంటూరు జిల్లా, వెల్దుర్తి మండలం, పట్లవేడుకు చెందిన బత్తుల నాగేంద్ర బాబు(23)**

విచారణలో...పై నిందితుడు ప్రస్తుతం విజయవాడ వచ్చి లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నాడు ఇతని వివాహమైనది 6 నెలల క్రితం తన భార్య గర్భవతి కావడంతో డాక్టరుకు చూపించగా తన భార్యకు ఏయిడ్స్ వ్యాధి అని తెలిసింది. వెంటనే తనుకూడు చెక్ చేయించుకోగా తనకు ఏయిడ్స్ ఉన్నది అని తేలడంతే ఆ విషయం ఊరిలో తెలిసిన దగ్గర నుండి తన ఊరిలో ఉండలేక విజయవాడ వచ్చి ఆటోనగర్‌లో లారీక్లీనర్‌గా పని చేస్తుండగా అనారోగ్యం కారణంగా పని సరిగా చేయలేక ఈ క్రమంలో తేలికగా డబ్బులు సంపాదించాలని విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో కూర్చుని ఏ.టి.యమ్ పరిజ్ఞానం లేని వ్యక్తులను టార్‌గెట్ చేసుకుని వారికి సహాయం చేస్తున్నట్లుగా నటిస్తూ వారి కార్డును మార్చి వారిని ఏమార్చి వారి పిన్ నెంబర్‌ను ముందుగా తెలుసుకుని ఏ.టి.యమ్ కార్డును రెండు సార్లు పెట్టి కార్డు సరిగా పనిచేయడం లేదు నాకార్డు పెట్టి చూస్తాను అని వారిని నమ్మ బలికి వారి ఏ.టి.యమ్‌ల నుండి రెండు సార్లుగా రూ.25 వేలు డ్రాచేసి ఈ డబ్బులు నా ఎకౌంట్‌నుండి డ్రాచేశాను మీకార్డు ఈ మిషన్‌లో పనిచేయడం లేదని చెప్పి వేరే మిషన్‌లో చూడమని చెప్పి పంపించవేయడం జరిగింది.

పై జరిగిన దొంగతనానికి సంబంధించి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఈ కేసును అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో సిసిఎస్ పోలీసులు ది.29.04.2018న విజయవాడ, కృష్ణలంక, పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్ సమీపంలో అనుమానంగా సంచరిస్తున్న బత్తుల నాగేంద్ర బాబును అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన రూ.25 వేలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --